నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 28 జూన్ 2024 8 పేజీలు

# ఐడిఓసీని పరిశీలించిన కలెక్టర్..

- అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గురువారం రోజున ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఉన్నడిస్ట్రిక్ ఆఫీసర్ క్వార్టర్స్ ను, కలెక్టరేట్ పరిస రాలను, ఆర్డీఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ మొత్తం ఒకేసారి ఎంతమంది ఉండవచ్చు, ఎన్ని రూమ్స్ ఉన్నాయి, ఎంత స్థలంలో ఇది నిర్మించడం జరిగిందని, చుట్టూ పక్కల ఏమేమి ఉన్నాయని ఆర్అండ్బి (మిగతా 2లో)



## ప్రణాళిక ప్రకారం
# పంటల సాగు జరిగేలా చర్యలు

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-వ్యవసాయ శాఖ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రణాళిక ప్రకారం పంటల సాగు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు రుణ మాఫీ సన్నద్ధత పై బ్యాంకర్లతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ విస్తీర్ణం, పంటల సాగు, ముఖ్యమైన పంటలు, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సహకారం, ఎరువులు, విత్తనాల లభ్యత, పంటలకు నీటి లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, మెకానైజేషన్, రైతు వేదికలు, రైతు నేస్తం వంటి వివిధ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఖరీఫ్ పంట సాగు సజావుగా నిర్వహించేందుకు రైతులకు సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియ (మిగతా 2లో)



## నాలుగు సంవత్సరాల చిన్నారితో సహా భావిలో దూకి
# వివాహిత ఆత్మహత్య

**సూర్య జగిత్యాల**



సారంగాపూర్ మండలంలోని అర్పల్లి గ్రామానికి చెందిన బొండ్ల మౌనిక అనే వివాహిత తన నాలుగు సంవత్సరాల కూతురు సాహితీ తో కలిసి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. బుధవారం రాత్రి ఇంట్లో కుటుంబ కలహాలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. మనస్థాపంతో కూతురుతో కలసి ఆత్మహత్య చేసుకుంది. గురువారం గ్రామ శివారులోని వ్యవసాయ భావిలో మృత దేహాలను గుర్తించారు. మృతురాలి కుటుంబ సభ్యులు వీరి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి మృతురాలు మౌనిక భర్త సురేష్ , అత్త జల లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

## నూతన క్రిమినల్
# చట్టాలపై ముగిసిన శిక్షణ

-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

సూర్య-గోదావరిఖని:

2లో



# పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి..

సూర్య-పెద్దపల్లి టౌన్

- రూ. 22కోట్ల అమృత్ పనులకు టెండర్లు..
- సమస్యలుంటే నేరుగా సంప్రదించాలి..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
- పెద్దపల్లి 6,7 వార్డుల సందర్శన..

2లో





# ప్రణాళిక ప్రకారం పంటల సాగు జరిగేలా చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

పకడ్బందీగా నిర్వహించాలని, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. పత్తి విత్తనాలు ఎక్కడ బ్లాక్ మార్కెట్ కాకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా అందుబాటులో ఉండాలని ఎక్కడ బ్లాక్ మార్కెట్ కావద్దని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల అవసరాల మేరకు ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ పరిశీలించాలని, ఎక్కడ కొరత రావద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ పరిధిలో కూరగాయల సాగు, ఆయిల్ పామ్ సాగు, పండ్ల తోటల పెంపకం మొదలగు లక్ష్యల సాధనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులతో రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు మంచి పంట దిగుబడి వచ్చే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు సూచనలు అందజేయాలని అన్నారు. రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు మరణిస్తే నిర్ణీత కాలంలో వారి కుటుంబానికి రైతు బీమా సహాయం అందేలా చూడాలని అన్నారు. రైతు భరోసా పథకం అమలు సంబంధించి ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను సేకరిస్తుందని, క్షేత్ర స్థాయిలో రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్,ఎల్.డి.ఎం. మల్లికార్జున్ సంబంధిత వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

# నూతన క్రిమినల్ చట్టాలపై ముగిసిన శిక్షణ

## -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ -ఆ చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన అవసరం

## -శాంతియుత ప్రయాణానికి భంగం కలిగించే వ్యవస్థీకృత నేరాలపై ఉక్కు పాదం

**సూర్య-గోదావరిఖని:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మూడు నూతన క్రిమినల్ చట్టాల పై రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బందికి నెల రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఇక్కడికి కమిషనరేట్ కార్యాలయంలో శిక్షణ పొందిన పోలీసులతో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు చేశారు. కొత్త చట్టాలతో పాటు కొన్ని చట్టాలకు పేర్లు కూడా మార్చడం జరిగిందని, ఆ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. భారతీయ న్యాయశాఖ చట్టం-2023 పూర్వం ఇండియన్ పీనల్ కోడ్-1860 గా ఉండేదని, ఈ చట్టంలో పలు మార్పులు శిక్షకాలంతో పాటు జరిమానా పెంచారని వివరించారు. భారతీయ న్యాయ సంహిత-2023 చట్టం తోపాటు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు జులై 1 నుండి అమలులోకి రానున్నట్లు తెలిపారు. శాంతియుత ప్రయాణానికి భంగం కలిగించే వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాదం, అదే తరహాలోని ఇతర నేరాలకు చెందిన మూలాలను ఉక్కుపాదంతో అణిచివేయడానికి ఈ చట్టాలను భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అమలవుతున్న భారతీయ శిక్షాస్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి(సీఆర్‌పీసీ), సాక్ష్యాధారాల చట్టం(ఎవిడెన్స్ యాక్ట్) స్థానంలో తీసుకొచ్చిన మూడు నూతన నేర చట్టాలకు గతేడాది డిసెంబరు 21న పార్లమెంటు ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో నెల రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించామని, కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని సూచించారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా పోలీసు సేవలందించేందుకు వీలుగా ఉంటుందని వివరించారు. నెల రోజులపాటు సమయపాలన పాటిస్తూ అందరికీ అర్థమయ్యేలా తరగతులు బోధించిన ఏసిపి మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ రాజేష్, వినీత, సంతోష్, సిబ్బంది పి.వంశీకృష్ణ, బి.శ్రీనివాస్, కె.రాము, ఏ.సంతోష్, కె.శ్రీనివాస్, తిరుపతి, శ్రీనివాస్ కు సీపీ ప్రశంస పత్రాలు అందచేసి అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి..

**సూర్య-పెద్దపల్లి టౌన్** పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం 6,7 వార్డుల్లో గురువారం ఎమ్మెల్యే విజయ రమణారావు మున్సిపల్, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణంలో త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలం మొదలు కావడంతో పట్టణంలో డ్రైనేజీ, త్రాగు నీటి సమస్యలపై అధికారులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 7వ వార్డు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యను వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. వార్డులో ఉన్న సమస్యలను తొందరలోనే పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. రానున్న వారం, పదిహేను రోజుల్లో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్, ఏఈ, విద్యుత్ అధికారులు కలిసి కట్టుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల్లో ఉన్న సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. దాదాపు రూ. 30 కోట్ల పైచిలుకు నిధులు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల కోసం జూన్ నుండి జులై మొదటి వారంలో టెండర్లను పిలిచి ఆగస్టు మొదటి వారంలోనే పనులు మొదలు చేసేలా కృషి చేస్తామని అన్నారు. అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చేసి, త్రాగు నీటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపల్లి పట్టణంలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని, స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. గత పాలకుల చేతిలో పెద్దపల్లి పట్టణం అతలా కుతలం అయ్యిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ, ప్రభుత్వ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ** సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని కోరుతూ మంథని ఆర్డీఓ హనుమాన్ నాయక్ కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతి పత్రం అందచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి కాంట్రాక్టు కార్మికులను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేకంగా కలిసినప్పుడు లేదా మీడియా ముందు ఈ కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు లేదా జీవో 22 ను అమలు చేసి తగు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చారని, ఇట్టి విషయాలపై సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి వినతి పత్రాలు అందచేయడం జరిగిందని, కానీ గత ప్రభుత్వం లాగా మాటలకు పరిమితమై మోసం జరిగిన విధంగా ఈ ప్రభుత్వం కూడా అలా చేయకుండా కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం న్యాయం జరగాలని సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంథని ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చి ఇట్టి విషయాలను ప్రభుత్వం దృష్టికి వారి ద్వారా పంపాలని కోరారు. ఈ కార్య క్రమంలో శ్యామ్, చంద్రమౌళి, దర్శుల వెంక టేష్, ఎం.లక్ష్మి, కే లక్ష్మి, స్వప్న, రాజేశ్వరి, సంపత్, రుక్మిణి, రాంచందర్, మనోహర్, రాములు, మణ తేజ, శ్రీనివాస్,రాజ్ కుమార్, రవి, పాల్గొన్నారు.



# ఐ డి ఓ సి ని పరిశీలించిన కలెక్టర్..

*(మొదటి పేజీ తరువాయి)*

అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బయట నుండి ఎవరు రావడానికి వీలు లేకుండా ప్రహరీ గోడను నిర్మించాలని, సిసి రోడ్లు అవసరమైతే మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్ లో కారు మరియు ఇతర వాహనాలను నిలుపుటకు పార్కింగ్ స్థలంలో షెడ్ ఏర్పాటు చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ ఏ. ఓ. కు సూచించారు. ఎండకు గానీ, వర్షానికి గానీ వాహనాలు తడిసి పాడవకుండా ఉండటానికి నాణ్యమైన షెడ్లను నిర్మించాలని, సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. జగిత్యాల ఆర్డీఓ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇన్ వార్డ్ రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. అలాగే భూసేకరణకు సంబంధించిన రిజిస్టర్లను, ఫైళ్లను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. భూసేకరణకు సంబంధించిన పనులు ఏ దశలో ఉన్నాయి, జాతీయ రహదారికి సంబంధించిన పూర్తి విషయాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, రోడ్లు, భవనాల శాఖ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆందోళనలకు మద్దతు తెలిపిన కేటీఆర్

## -జులై 1 నుండి దశలవారీగా ఆందోళనలు

## -టీబీజీకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డి



**సూర్య-గోదావరిఖని:** తెలంగాణలోని బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియకు వ్యతిరేకంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలకు సంపూర్ణ సహకార అందిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం సింగరేణి పరిధిలోని మాజీ ఎమ్మెల్యేలు, సింగరేణి ప్రాంత నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమావేశం అయినట్లు చెప్పారు. సింగరేణిని ప్రైవేటీకరించేందుకే కేంద్రం తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కేంద్రంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మక్కు అయి వాళ్లకు, బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విషయం తేటతెల్లమైనట్లు తెలిపారు. సింగరేణి సంస్థను నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం సిద్ధమవుతారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు కుమ్మక్కై నవ్వుకుంటూ సింగరేణి గనులను అమ్మకానికి పెట్టినట్లు ప్రతి సింగరేణి కార్మికుడు గుర్తించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలకు పైగా తెలంగాణ బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగామని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రెండు బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు కేటాయించినప్పటికీ తట్టెడు తెలంగాణ బొగ్గును ఎత్తకుండా విజయవంతంగా అడ్డుకున్నామని గుర్తు చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జూలై 1వ తేదీ నుండి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు, తెలంగాణ సమాజం తమ ఆందోళనకు కలిసి రావాలని రాజిరెడ్డి కోరారు.

# సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సంస్థ ద్వారా

## గ్రామపంచాయతి కార్మికులకు ఇన్సూరెన్స్ సదుపాయం..!

**సూర్య, సెంటినరీ కాలనీ** కమాన్పూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన దాదాపు 14 మంది పారిశుద్ధ్య కార్మికులకు లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం సుందరం ఫౌండేషన్ సంస్థ ద్వారా ఫౌండర్ బోనాల వెంకటస్వామి కల్పించి వారికి ఇన్సూరెన్స్ కి సంబంధించిన బాండ్ కాగితాలను కమాన్ పూర్ తహసీల్దార్ ద్వారా గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు మీ సంస్థ ద్వారా చేయడం ఆనందంగా ఉందని, ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేసి ప్రజలకు సాయపడాలని సూచిస్తూ అభినందనలు తెలియజేశారు. అనంతరం సిబ్బంది సుందరం ఫౌండేషన్ సభ్యుల కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వర్ రావు, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, చింతపండు మధు, చాట్ల గట్టయ్య, సుందరం ఫౌండేషన్ సభ్యులు, కార్మికులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ మొక్కలు నాటిస్తే.. విద్యుత్ అధికారులు నరికెస్తరా

### - ప్రజాప్రతినిధులకు స్పందించండి ఎమ్మెల్యే సంజయ్

**సూర్య మల్లాపూర్**

కేసీఆర్ మొక్కలు నాటిస్తే విద్యుత్ అధికారులు నరికి వేయిస్తారా.. అంటూ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ విద్యుత్ అధికారుల పై మండిపడ్డారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అశోక చక్రవర్తి రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటించెను అన్నది విన్నాం కాని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించడం చూసాం అ



చెట్లను విద్యుత్ అధికారులు నరికి వేయించడం సబబు కాదన్నారు. గత ప్రభుత్వంలో 24గంటల కరెంటు అందించారు ప్రస్తుతం ఏ ఇంటికి ఆ కరెంటు అందడం లేదని గత పాలనతో పోల్చారు. ప్రజల సమస్యల పై ప్రస్తావించే ప్రజాప్రతినిధులు సంప్రదిస్తే అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం ఎంపీపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఎంపీటీసిలు, అధికారులు, ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

### డిప్యూటీ డిఎంహెచ్ వో శ్రీనివాస్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నాచుపల్లి లో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాన్ని గురువారం డిప్యూటీ డి ఎంఎచ్ వో శ్రీనివాస్ సందర్శించారు. గ్రామం లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనము పూర్తిస్థాయిలో నిర్మి%శీ%చడం కాలేదు, అసంపూర్తిగా నిర్మి%శీ%చబడిన భవనాన్ని పరిశీలించి హాండ్ ఓవర్ గురించి మాట్లాడారు. ఫీవర్ సర్వే జరుగుతున్న నాచుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని సందర్శించి ఇంటింటి సర్వేలో ఆశాలు చేస్తున్న ఫీవర్ సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి అందరి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలని ఎవరికైనా జ్వరాలు ఉన్నట్లయితే వెంటనే మందులు పంపిణీ చేయాలని ఆశాలకు సూచించారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి అందరూ అందుబాటులో ఉండి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. దోమలు పెరగకుండా దోమలు కుట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ ఉపయోగించాలని చెప్పారు. దోమ తెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ తో పాటు డిపిఓ స్వామి , సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీధర్, మండల వైద్య అధికారిణి డాక్టర్ పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, ఎమ్ఎల్ఎచ్ పి షాజియా, సూపర్వైజర్ వెంకట నరసమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు,పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మహేందర్

**సూర్య, కోరుట్ల టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా క్లబ్ అధ్యక్షునిగా కుందారపు మహేందర్, సెక్రటరీగా శ్రీగద్దె నరేంద్ర, ట్రెసరర్ గా కొమ్ముల జగపతి రెడ్డిలు, అలాగే మహిళా క్లబ్ అధ్యక్షులుగా పోతని శ్రీలత, సెక్రెటరీగా పొలాస గీతారాణి, ట్రెసరర్ గా మంచాల రోజా రమణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ లయన్ డాక్టర్ రేకుల విజయ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. జిల్లా నాయకులు డిసిఎస్ లయన్ వాలేటి శ్రీనివాసరావు, డి సి జె ఎస్ లైన్ జయప్రకాష్, జి ఈ టి లయన్ సేగంటి నరేష్, ఎల్సిఐఎఫ్ గుండి వెంకటరమణ, ప్రస్తుత రెండు క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు లయన్ వనపర్తి చంద్రమోహన్ లయన్ రమ్య, లయన్ కుందారపు మహేందర్ లయన్ ప్రేమలత, ట్రెజరర్ లో కొండబత్తిని అనంత ప్రసాద్ లయన్ రాధిక, లవ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ గంద్ర దిలీప్ రావు, నూతన రీజియన్ చైర్మన్ లయన్ పోతన ప్రవీణ్ కుమార్, ప్రస్తుత జోన్ చైర్మన్ లయన్ అల్లాడి శోభ నూతన జోన్ చైర్మన్ లైన్ ఆడెపు కమల,జిల్లా నాయకులు మాజీ రీజియన్ చైర్మన్లు లయన్ గుంటుక చంద్ర ప్రకాష్,లయన్ అల్లాడి ప్రవీణ్,లయన్ ఆడెపు మధు, లయన్ చాప కిషోర్, లయన్ మాజీ జోన్ చైర్మన్లు గొంతుక సురేష్ బాబు చాప వంధన, మాజీ ప్రెసిడెంట్లు లయన్ డాక్టర్ అనుప్ రావు,లయన్ అన్నం అనిల్, లయన్ గంద్ర అజయేంద్రరావు లయన్ గుంటుక కవిత, మాజీ సెక్రటరీలు లయన్ ఎక్కల్ దేవి సుధాకర్ కటకం శంకర్,గుంటుక మహేష్ ఏలేటి లక్ష్మారెడ్డి, పుప్పాల ప్రభాకర్, అనపర్తి శ్రీనివాస్ ఎలిమిళ్ళ రామనారాయణ, చౌకి రమేష్ తుమ్మనపల్లి సత్యనారాయణ పడాల నారాయణ గౌడ్, భీమనాతి రాధా కిషన్ బండి మురళి,బండి మహాదేవ్, కొమ్ముల జీవన్ రెడ్డి, పిడుగు గుణాకర్ రెడ్డి, పలాస రవీందర్, డాక్టర్లు గంద్ర కేశవ్ అన్వేష్, డాక్టర్ బోగ శంకర్,డాక్టర్ పెండ్యాల రమేష్, డాక్టర్ ఒడ్నాల నరేష్,డాక్టర్ ముక్క ఇంద్రనీల్,గంద్ర రాధిక,గుంటుక వందన,కొమ్ముల నవ్య, లియో క్లబ్ జిల్లా నాయకులు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ సిబ్బందికి అవగాహన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు100 రోజుల స్పెషల్ ఎవర్నెస్ క్యాంపెయిన్ భాగంగా జగిత్యాల పట్టణంలోని కావ్య శ్రీ నర్సింగ్ హోమ్ డయాగ్నస్ సెంటర్లలో గురువారం మెడికల్ సిబ్బంది, నర్సింగ్ స్టాఫ్ లకి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ గురించి వివరించారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి వివరించారు. ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. కనకదుర్గ, ఆస్పత్రి వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం టీమ్ కె ఆశ్విని , డిస్టిక్ కో ఆర్డినేటర్ గౌతమి , స్వప్న జెండర్ స్పెషలిస్ట్, హేమాశ్రీ స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ పాల్గొన్నారు.

## ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు

**సూర్య, కోరుట్ల టౌన్**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు ఆదేశాలు జారి చేసినారు. ఇట్టి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది, నీటిపారుదల శాఖ సిబ్బంది చే సంయుక్తంగా పట్టణంలోని మద్దుల చెరువు, తాళ్లచెరువు, కంచరకుంటలను పరిశీలించి యఫ్టిఎల్, బఫర్ జోన్ లో ఉన్న నిర్మాణాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి, డీ.ఈ.ఈ ఎం. అభినయ్ కుమార్, టి పి ఓ ప్రవీణ్ కుమార్, టీ పి ఎస్ రమ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ గజనంద్, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## పత్తి పంటను అధిక సాంద్రత పద్ధతిలా సాగు చేయాలి

### - జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి

**సూర్య కొడిమ్యాల (1)**

జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామము లో గురువారం అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త,కోఆర్డినేటర్ డాక్టర్ కె.మదన్ మోహన్ రెడ్డి అధిక సాంద్రత పత్తి సాగు విధానం లో పాటించవలసిన మెళకువలు గురించి చెప్తూ, ఆసక్తి గల రైతులందరు ఈ పద్ధతిలో మొక్కల మధ్య దూరం 90ఐ15 సెంటిమీటర్లు లేదా 80ఐ20 సెంటిమీటర్ల ఎడంతో విత్తుకొని పత్తి సాగులో ఎకరాకు 29,630 లేదా 25000 మొక్కల సంఖ్యను పాటిస్తే వర్షాధారంగా సుస్థిర దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే పంట శాఖీయ దశ పెరుగుదల నియంత్రణ కు పత్తి విత్తిన 45 రోజుల దశలో ఒకసారి మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును లీటర్ నీటికి 1.0 మి.లీ. కలిపి పిచికారీ చెయ్యాలి. అలాగే పంట 60–70 రోజుల దశలో మరొకసారి పిచికారి చేసినట్లయితే మొక్క శాఖీయ దశ పెరుగుదల నియంత్రణలో ఉండటమే కాకుండా మొక్క గుబురుగా పెరగకుండా కాయ బరువు పెరుగుతుంది. మిగిలిన యాజమాన్య పద్ధతులు మామూలు ప్రత్తి



సాగులో ఉన్న విధంగానే ఉంటుంది. అదిక సాంద్రత ప్రత్తి సాగుకు (90 %ఇ% 15 సెం.మీ. ఎడంలో) ఎకరానికి సుమారుగా 2 నుండి 3 కిలోల విత్తన మోతాదు అవసరం ఉంటుంది. సాధారణ ప్రత్తిలో ప్రత్తిని 3–4 సార్లు తీయడం జరుగుతుంది., సరాసరి దిగుబడి 8 క్వింటాల్లు,కూలీల ఖర్చు ఎక్కువ ఉంటుంది.అధిక సాంద్రత పద్ధతిలో ఒకటి రెండు సర్లకే పత్తి మొత్తం తీయడం జరుగుతుంది, కూలీల ఖర్చు తక్కువగా ఉంటుంది.పంట కాలం నవంబర్ డిసెంబర్ నెలల్లో పూర్తి అవడం వల్ల పత్తిలో గులాబీ రంగు పురుగు వ్యాప్తిని అరికట్టానికి తోడ్పడుతుంది. అలాగే ఇంకో పంటగా పెసర్లు, నువ్వులు వంటివి సాగు చేసుకుని రైతులు అధిక లాభం పొందే అవకాశం ఉంటుంది. అలాగే పత్తిలో కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి కూడా రైతులకు తెలియజేశారు. అదే విధంగా ప్రస్తుతం వరి నారు మడిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి కూడా రైతులకు అవగాహన కల్పించారు. తదనంతరం జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయంలో కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ, ప్రస్తుతం పత్తిని అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయాలని తద్వారా మంచి దిగుబడులు పొందాలని రైతులను కోరారు. అలాగే వరిలోనే కాకుండా ఇతర పంటలలో కూడా యాంత్రీకరణ ను రైతులు అందిపుచుకోవాలని, ముఖ్యంగా ప్రస్తుతం పత్తిలో విత్తనాలను పెట్టే న్యుమాటిక్ ప్లాంటర్ విత్తనాలను విత్తుకున్నట్లైతే సమయంతో పాటు కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి, కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట యంగ్ ప్రొఫెషనల్స్ ఆర్ రాజేష్, పి రాజేష్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, గ్రీష్మ, లావణ్య, మంజుల, రాశి సీడ్స్ ప్రతినిధి రమణా రెడ్డి, ఎక్సెల్ గ్రాండ్ అగ్రి సొల్యూషన్స్ కంపెనీ ప్రతినిధి రాజేందర్ రెడ్డి, రైతులు తదితరులు,పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చుట్టూ రౌడీలు కబ్జాదారులే

**సూర్య, జమ్మికుంట**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చుట్టూ ఉన్న వారంతా రౌడీలు, కబ్జాదారులేనని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కౌశిక్ రెడ్డి వెనుక ఉన్న వారంతా భూ కబ్జాలు, పంచాయతీ పేరా తుపాకులతో బెదిరింపులకు పాల్పడే వారు అని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మీడియాలో ప్రచారం కోసమే గత కొంత కాలంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆధారాలు లేని అసత్య అవినీతి, ఆరోపణలు చేస్తూ ఫ్రీ పబ్లిసిటీ కోసం కౌశిక్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇసుక ట్రాక్టర్ యజమానుల నుండి, జమ్మికుంట వ్యాపారుల నుండి నువ్వు డబ్బులు వసూలు చేసింది వాస్తవం కాదా అని, పుట్టినరోజు కి హోర్డింగుల ఏర్పాటుకి నువ్వు వ్యాపారుల నుండి డబ్బులు వసూలు చేసి వారిని ఇబ్బంది పెట్టింది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ తెలంగాణ కోసం



కొట్లాడిన గొప్ప నాయకుడని, కౌశిక్ రెడ్డి కి, మంత్రి పొన్నం కి నక్కకి నాగలోకానికి ఉన్న తేడా ఉందని, నీలాంటి పిచ్చి నాయకుని ఆరోపణలకు తాము కానీ మా నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కానీ స్పందించమని తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కౌశిక్ రెడ్డి అనుచరులు పలు భూ అక్రమణలకు పాల్పడ్డారని ఆరోపించారు. కౌశిక్ రెడ్డి ఆయన అనుచరులు మొత్తం దొంగలని, రౌడీలని అన్నారు. జమ్మికుంట పట్టణంలోని మహిళా మండలి స్థలాన్ని నీ అనుచరుడు కబ్జా చేసి, అందులో భవన నిర్మాణం చేసిన మాట వాస్తవం కదా అని, మహిళా మండలికి చెందాల్సిన భూమిని నీ అనుచరుడు అధికారం ఉందని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఒక సర్వే నెంబర్ లో హౌస్ పర్మిషన్ తీసుకుని పక్కన ఉన్న మహిళా మండలి స్థలంలో అక్రమ నిర్మాణం చేశారని ఆరోపించారు. ఈ కబ్జా పై స్థానిక మున్సిపల్ కమీషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ లో ఇన్ని సంవత్సరాల నుండి దొంగ బిల్లులు పెట్టి లక్షల రూపాయలు దండుకున్న నీ అనుచరులకు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు. కౌశిక్ రెడ్డి ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుండి లక్షల రూపాయల వసూలు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, కౌన్సిలర్లు పొనగంటి సారంగం, పొనగంటి రాము, కుతాడి రాజయ్య, బొంగోని వీరన్న, మారపెల్లి బిక్షపతి, రావికంటి రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి పాల్గొన్నారు.



## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

**సూర్య కరీంనగర్ టౌన్**

గ్రామీణ ఉపాధి పని చేసిన కూలీల పెండింగ్ వేతనాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరల కనుగుణంగా వ్యవసాయ కూలీల వేతనాలను పెంచాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు కౌలు రైతులకు 15 వేల రూపాయలు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ డిమాండ్ చేశారు.సుంకరి సంపత్ అధ్యక్షతన జరిగిన గ్రామీణ ఉపాధి చట్టం కనీస వేతనాలు అమలు జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవసాయ కూలీల కనీస వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా రివైజ్ చేసి పెంచడం లేదన్నారు. గ్రామీణ ఉపాధి పని చేసిన వారికి వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలి అని చట్టం డైరెక్షన్ ఉన్న కూడా మూడు నెలల పెండింగ్ వేతనాలు కూలీలకు అందక ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. తక్షణమే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కనీస వేతనం రోజు కూలి 600కు పెంచాలని పని దినాలను 200 రోజులు పెంచాలని పట్టణ పేదలకు గ్రామీణ ఉపాధి హామీ పనిని విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని పేదలను కౌలు రైతులను ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలను తెల్ల రేషన్ కార్డు లేని వారిని పింఛన్లకు అర్హత కలిగిన వాళ్లను ఇప్పటివరకు గుర్తించకపోవడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు లబ్ధిదారులను గుర్తించకుండా సంక్షేమ పథకాలను ఎట్లా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ సదస్సులో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవ్వం పెల్లి అజయ్, వడ్ల రాజు , జిల్లా సహాయ కార్యదర్శి రాయకంటి శ్రీను, అంబాల సుశీల, ఏ స్వప్న, మంగ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై లోకాయుక్త లో ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ మండలంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీరాజ్ అధికారులపై హుజురాబాద్ పట్టణానికి చెందిన టేకుల శ్రావణ్ లోకాయుక్తలో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండల పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి పలు అక్రమ నిర్మాణాలపై జిల్లా, మండల పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు లేవని అన్నారు.



## దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలి

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**సూర్య, హుజురాబాద్**

దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు రెండో విడత సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వారు ఆందోళన నిర్వహించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వెంటనే రెండో విడత నిధులను మంజూరు విడుదల చేయాలని అన్నారు. దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయడంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాత్సారం చేయడం వల్లే రెండో విడత నిధులు రాలేదని చెప్పారు. దళితుల ఓట్ల కోసమే అప్పటి అధికారులతో బలవంతంగా లాంగ్ లీవ్ పెట్టించి దళిత బంధు ను నిలిపివేశాడని, అందుకే కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా వెళ్లి కేసీ క్యాంప్ లోని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్, రామంచ రాకేష్, అకినపెల్లి ఆకాష్, దాసరపు నాగరాజు, రక్షిత్, బిక్షపతి, అరుణ, సరిత, రీటా పాల్గొన్నారు.

## వైభవంగా ముకాస పోచమ్మ బోనాల ఉత్సవాలు.

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. డప్పుచప్పుల్ల నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు బోనాలతో పోచమ్మ దేవాలయానికి తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. పిల్లా పాపలతో కాపు సంఘం సభ్యులు అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్ హాజరై పూజలు నిర్వహించి, సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## సీ.ఎం.ఆర్. లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలి

**-పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్షలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులు సీ.ఎం.ఆర్. లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో పౌర సరఫరాల శాఖ అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించి సకాలం లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. మిల్లర్లు సీఎంఆర్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోవాలని, సరైన ప్రణాళిక రూపొందించి సకాలం లో లక్ష్యం చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను కలిసిన బండ శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**




బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసిఆర్ ని గురువారం ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చారు. తన కుమారుడు సాయిని కేసిఆర్ కి పరిచయం చేయగా కేసిఆర్ ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు భీమ యోజన వినియోగించుకోవాలి

**- గంగపుత్ర ఐక్యత మహిళ సంక్షేమ సంఘం బీర్పూర్ మండల అధ్యక్షురాలు పందిరి విజయ**

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల మత్స్య కార్మికులు మాత్స భీమ యోజన వినియోగించుకోవాలని మత్స్య కార్మిక సంఘ మండల అధ్యక్షురాలు పందిరి విజయ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆమె మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యుడిగా ఉండి చేపలు పట్టి జీవించే మత్స్యకారులు ప్రమాద వశాత్తు మరణిస్తే సభ్యుడి పేరు మీద బీమా ఉంటే వారి కుటుంబంలో అర్హుతులైన వారికి బీమా పరిహారం చెల్లిస్తారని తెలిపారు.ఇందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి బీమా యోజన పథకం అమలు చేస్తుందనీ సంఘంలో సభ్యత్వ ఉన్న ప్రతి ఒక్కరికి వర్తిస్తుందనీ బీమా ప్రీమీయాన్ని సభ్యుల పంక్షాన కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయన్నారు. ఈ పథకంలో అర్హులైన సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు, అంగవైకల్యం సంభవిస్తే రూ. 2.5 లక్షల, ప్రమాదంలో గాయపడితే రూ. 25 వేలు ఇచ్చే విధానంలో బీమా పరిహారం రూపొందించారనీ దీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు

## ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలు

**సూర్య ముత్తారం**



ముత్తారం,మండలంలోని కేశనపల్లి పెట్రోల్ బంకు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మైదంబండ గ్రామానికి చెందిన సిరవేన అజయ్ ద్విచక్ర వాహనం పై ముత్తారం మండల కేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణమైన అజయ్ తమ గ్రామానికి వెళుతుండగా కేశనపల్లి పెట్రోల్ బంకు దగ్గర బైక్ అదుపుతప్పి కింద పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. స్థానికులు 108కు ఇచ్చిన సమాచారం మేరకు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 28 జూన్ 2024




# నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

-జూలై 1వ తేది నుండి దేశంలో అమలు కానున్న నూతన చట్టాలు - జిల్లాలో రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

-తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలు చేయాలి. -జిల్లా నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య, రాజన్న సిరిసిల్ల.

దేశవ్యాప్తంగా జూలై 1 నుండి అమలులోకి రానున్న నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ జూలై 01వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా అమలుకానున్న భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లపై ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి అవగాహన ఉండాలనే ఉద్దేశంతోనే శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన ఉండాలని,నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని ఆయన వెల్లడించారు. ప్రజల్లో భద్రత పై విశ్వాసం కలిగించేందుకు విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి చట్ట ప్రకారం న్యాయం చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతి, పెండింగ్లో ఉండటానికి గల కారణాలు అడిగి తెలుసుకోవడంతో పాటు



పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపి వాటి సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాదాలకు గల కారణాలను నివారించేందుకు సంబంధిత అధికారులతో కలిసి చర్యలు చేపట్టాలని సూచించారు.వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్ల పై ,మూల మలుపుల వద్ద, అప్రోచ్ రోడ్ల వద్ద భారీ కేడ్స్, రబ్బర్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించు కుని తిరుగు తున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని అన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరిగే ఆస్కారం ఉంటుందని అన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలు అయిన గంజాయి, గుడుంబా, పేకాట,పిడిఎస్ రైస్,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. మీకోసం కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ రోడ్ ప్రమాదాలు, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలు, షీ టీమ్ పై అవగాహన కల్పించాలన్నారు.తెలంగాణ పోలీస్ శాఖ అమలు పరుస్తున్న ఫంక్షనల్ వర్టికల్స్ సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు.గత నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 22 మంది పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ ప్రశంశ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖ ర్ రెడ్డి,సర్వర్,సి.ఐ లు,ఆర్.ఐ లు ,ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బిఆర్ఎస్ నాయకుడు మృతి...

సూర్య, గంభీరావుపేట



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మద్దివేని నారాయణ (50) అనే బిఆర్ఎస్ నాయకుడు బుధవారం రోజున అనారోగ్యంతో మృతి చెందాడు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల కార్యకర్తగా పనిచేసి రెండు పర్యా యలు గంభీరావుపేట పట్టణపార్టీ అధ్యక్షుడిగా పని చేశాడు. గతంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడుగా పనిచేసి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. మృతుడు నారాయణకు భార్య కూతురు కొడుకు ఉన్నారు. సొంత ఇల్లు లేకపోవడంతో తాత్కాలికంగా డబల్ బెడ్ రూమ్ ఇంటిలో తలదా చుకుంటున్నారు. మృతుడికి పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# పట్టుదలతో ఫలితాల సాధనకు కృషి చేయండి ... డిఈ ఓ..

సూర్య, బోయినపల్లి



ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులందరూ పట్టుదలతో మంచి ఫలితాల సాధన కోసం , ప్రణాళికలు రూపొందించుకొని కృషి చేయాలని సిరిసిల్ల జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు .గురువారం బోయినిపల్లి మండలం విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడుతూ 10వ తరగతిలో మంచి ఫలితాలు ఈ పాఠశాలలో రావడం అభినందనీయమన్నారు.అలాగే రానున్న రోజుల్లో సైతం ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే ఆదర్శవంతమైన పాఠశాలగా పేరు పొందేందుకు పోటీపడాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా విద్యా బోధన చేసి విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా పాటుపడాలన్నారు .పాఠశాల లో ఉపాధ్యాయ బోధన తీరు ,విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరులను పరిశీలించి పాఠశాల స్థితిగతులను ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ను అడిగి తెలుసుకొని డిఇవో సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం తొమ్మిదోవ తరగతికి వెళ్ళి ఐఎఫ్ పి బోర్డుపై ఆంగ్లం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు రాధిక బోధన తీరును పరిశీలించారు.

# అర్హులకు మహిళశక్తి అందించాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య, రాజన్న సిరిసిల్ల



అర్హులకు మహిళశక్తి పథకం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో డీఆర్డీఓ శాఖ అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్షించారు. మహిళశక్తిలో భాగంగా జిల్లాలోని 31 ఎస్ హెచ్ జీ గ్రూపులకు స్కూల్ విద్యార్థులకు 34,387 యూనిఫాంలు కుట్టించి పంపిణీ చేశామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ పథకం లో భాగంగా జిల్లాలో ఎంత మందికి జాబ్ కార్డులు ఉన్నాయి? ఇప్పటిదాకా ఎంత మందికి ఉపాధి కల్పించారో కలెక్టర్ ఆరా తీయగా, జిల్లాలో మొత్తం 97883 జాబ్ ఉన్నాయని, 61, 465 మందికి ఉపాధి కల్పించామని డీఆర్డీఓ తెలిపారు. బ్యాంక్ లింకేజ్, స్త్రీ నిధి, పీఎంఎఫ్ఎంఈ పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మనోహర్ రెడ్డి పరామర్శ

- మృతురాలు అర్పిత పార్థీవదేహానికి నివాలులు

సూర్య, వేములవాడ టౌన్



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని బాలానగర్ లో గురువారం అనారోగ్యంతో మరణించిన "అర్పిత" భౌతిక కాయానికి నివాళులర్పించి, అనంతరం వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన "ఎర్ల మహేష్" కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు.వారి వెంట కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అజీమొద్దీన్, విజయ్ యాదవ్, మేకల రాయపు రెడ్డి,ఇన్నారెడ్డి,సల్మాన్ రెడ్డి, బాలస్వామి తదితరులు ఉన్నారు.

# సికింద్రాబాద్ వాస్తవ్యులు గుండయ్య భారీ విరాళం

- రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు రూ. 25 లక్షలు

- రాజన్న గోషాలకు రూ.10 లక్షల విరాళం

సూర్య, వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా, దక్షిణ కాశీగా పేరు గాంచిన ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి సికింద్రాబాద్ వాస్తవ్యులైన గల్లా గుండయ్య గురువారం స్వామి వారిని దర్శించుకొని రాజన్న నిత్యాన్నదాన ట్రస్ట్ కు రూ.25 లక్షలు, స్వామివారి గోశాలకు రూ.10 లక్షల విలువగల రెండు చెక్కులను వేర్వేరుగా ఆలయ ఏ.ఈ.ఓ. ప్రతాప నవీన్,ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు కు అందజేశారు. సికింద్రాబాద్ వాస్తవ్యులు గల్లా గుండయ్య వారు ఈరోజు స్వామి వారిని దర్శించుకున్న అనంతరము స్వామివారి అన్నదాన ట్రస్ట్ కు 25 లక్షలు మరియు గోశాల గోశాలకు 10 లక్షల విరాళము ఆలయ ఏఈఓ ప్రతాప నవీన్ , ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములకు అందజేశారు.

# రుద్రవరం సింగిల్విండో పాలకవర్గం సమావేశం

సూర్య,వేములవాడ టౌన్



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం సింగిల్విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవ్ రావు అధ్యర్యంలో పాలకవర్గ సభ్యుల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.సమావేశం అనంతరం నూతనంగా నిర్మిస్తున్న సింగిల్విండో భవన నిర్మాణాన్ని సందర్శించారు.

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సూర్య సిరిసిల్ల టౌన్

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడల అధికారి రాందాస్ తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండల స్థాయిలో జూన్ 21 నుండి 25 వరకు జరిగిన మండల స్థాయి ఎంపికలో పాల్గొని ఎంపికైన బాలబాలికలు ఈనెల 28న జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కు ధ్రువీకరణ పత్రాలు,ఐదు ఫోటోలతో హాజరుకావాలని జిల్లా అధికారి రాందాస్ కోరారు.

# ఆధ్యాత్మిక పర్యటనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య, వేములవాడ




రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా కర్నాటక రాష్ట్రం,దక్షిణ కన్నడ జిల్లాలోని సుప్రసిద్ధ శ్రీ కుక్కే సుబ్ర మణ్య స్వామి వారిని గురువారం వారి కుటుంబ సమే తంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- బోయిన్ పల్లి పి.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ

సూర్య, బోయినపల్లి



జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు , వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కలెక్టర్ గురువారం ఉదయం బోయిన్ పల్లి పి.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దవాఖానలో కేవలం ఆయుష్ డాక్టర్, ఫార్మసిస్ట్ లు మాత్రమే హాజరు కావడం ఇతర వైద్యులు, సిబ్బంది ఎవరూ లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.దవాఖాన లో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యులు , వైద్య సిబ్బంది ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ సకలం లో ఆసుపత్రులకు హాజరై రోగులకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని,ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచా లని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని పరిసరాలు పరిశీలించారు.

# రేపు ఇల్లంతకుంట మండల సభ.

సూర్య, ఇల్లంతకుంట.

రేపు శనివారం ఇల్లంతకుంట మండల సభ చివరి సమావేశాన్ని నిర్వహించతలపెట్టినట్లు ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు.5 ఏళ్ళు పూర్తి కానున్న నేపథ్యంలో చివరి సమావేశంతో పదవి విరమణ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులందరూ హాజరు కావాలని కోరారు. అననంతరం సన్మానం సభ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కాలం చెల్లిన ఆహార పదార్థాలతో రోగాలు

## - నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వ్యాపారులు

## - ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలేవీ

**సూర్య ఎండపల్లి**

కాలం చెల్లిన ఆహార పదార్థాలను నిల్వ చేస్తూ విక్రయిస్తూ, ప్రజల ఆరోగ్యం తో చెలగాటం ఆడుతున్నారు పలు హెూటళ్ళు రెస్టారెంట్, బేకరి ఫాస్ట్ ఫుడ్ నిర్వహకులు. మండల పరిధిలో ప్రముఖ హెూటళ్లలో కాలం చెల్లిన ఆహార పదార్థాలు,సరైన ప్రమాణాలు పాటించకుండా, అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాల తయారీ చేస్తున్నారు.కాలం చెల్లిన ఆహార పదార్థాలు 4 రోజుల క్రితం వండిన వంటకాలు .ఫ్రిజ్ లో అపరిశుభ్రమైన వాతావరణంతో నిల్వ ఉంచి విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. నిర్వాహకులు ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వకుండా, కాలం చెల్లిన మాసం, పిండి, బేకరి, ఐటమ్స్ తో ఆహార పదార్థాలని వండి విక్రయించడం పరిపాటిగా మారింది. ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో కాలం చెల్లిన ఆహార ఉత్పత్తులు, వండిన వంటకాలను అపరిశుభ్రమైన వాతావరణంలో వంటకాలను, కాలం చెల్లిన ఆహార పదార్థాలను నిత్యం విక్రయిస్తూ ధనార్జనే ధ్యేయంగా హెూటల్





నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.హెూటల్ ఫుడ్ అంటేనే బెంబేలెత్తిపోయే పరిస్థితి తీసుకొస్తు న్నాయి కొన్ని హెూటల్ యాజమాన్యాలు. కనీస నిబంధనలను సైతం పాటించకుండా ఇష్టా రీతిన అపరిశుభ్ర వాతావరణంలో వంటలు వండేస్తున్నాయి. తద్వారా హెూటల్ కి వెళ్లి భోజనం చేసేవారు అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి. ముఖ్యంగా నాన్ వెజ్ ప్రియులను ఈ హెూటళ్లు ఎక్కువగా బెంబేలెత్తిస్తున్నాయి.కొన్ని హెూటల్స్ కుళ్లిపోయిన మాంసానికే మసాలా దినుసులు అద్ది బిర్యానీ సహా ఇతరత్రా నాన్ వెజ్ ఐటెమ్స్ వండేస్తున్నట్లు అరోపణలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఉన్న కొన్ని హెూటల్స్ కు నిత్యం కొన్ని క్వింటాళ్ల మాంసం సరఫరా అవుతుంటుంది. అయితే ఈ మాంసం అపరిశు భ్ర వాతావరణంలో విక్రయిస్తూ నిల్వ చేయడం తో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందంటున్నారు వైద్యులు. అదీగాక వైద్యాధి,కారుల సూచనలు కూడా వీరు ఖాతరు చేయ ట్లేదన్న ఆరోపణ లున్నాయి. కొన్ని బేకరి ఉత్ప త్తులు తయారు చేసే బ్రెడ్ తీపి వస్తువులు నిల్వ చెసి విక్రయి స్తుడడం తో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించేలా నిరంతరము తనిఖీలు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సజావుగా రైతుల రుణమాఫీ చేసేందుకు సన్నద్ధం కావాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## -12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాల మాఫీ

## -ఆధార్ నెంబర్ ద్వారా రైతుల డుప్లికేట్ బ్యాంకు ఖాతాలను గుర్తించాలి

## -రైతు రుణమాఫీ సన్నద్ధత పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో రైతు రుణమాఫీ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు రుణ మాఫీ సన్నద్ధత పై బ్యాంకర్లతో రివ్యూ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన రుణమాఫీ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 61 వేల 343 రైతులు ఉండగా ఇందులో 40వేల 567 మంది రైతులకు 240 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, 10వేల 756మంది రైతులకు ప్రాసెస్ లో కలదని,మిగిలినవి వివిధ సాంకేతిక కారణాలైన ఆధార్ లింకేజీ లేకపోవడం, ఆధార్ నెంబర్ తప్పుగా ఇవ్వడం,మరణించిన రైతులు మొదలగు ఇతర కారణాల వలన రుణమాఫీ జరుగలేదని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 మధ్యలో తీసుకున్న రైతు రుణ మాఫీ చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసే మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ రుణమాఫీ ఫలితం చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. గతంలో వచ్చిన విధంగా సాంకేతిక సమస్యల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ముందు



జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకుల వారీగా రైతుల రుణ ఖాతా వివరాలు కలెక్టర్ ఆరా తీశారు. రైతుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ముందస్తుగానే రైతుల బ్యాంకు ఖాతా ధ్రువీకరణ ప్రక్రియ ప్రారంభించాలని, ఆధార్ నెంబర్ ఆధారంగా డూప్లికేట్ బ్యాంకు ఖాతాలను గుర్తించి శనివారం నాటికి నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, డి.ఏ.ఓ భాస్కర్ ఇతర సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తున్న అధికారుల సస్పెండ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపెల్లి జిల్లా భూగర్భ జల శాఖ అధికారిగా పనిచేస్తున్న కే.రవి శంకర్, జిల్లా ఆడిట్ అధికారిగా పనిచేస్తున్న ఎం. సురేష్ బాబు లు విధుల పట్ల అలసత్వం వహిస్తున్నందున ఇద్దరూ అధికారులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,జిల్లా భూగర్భ జల అధికారి, జిల్లా ఆడిట్ అధికారులు ముందస్తు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్, సంబంధిత కార్యాలయాల హాజరు రిజిస్టార్లను పరిశీలిస్తే గత 10 రోజులుగా ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరవుతున్నట్లు, విధుల నిర్వహణ పట్ల జిల్లా అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా సదరు కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది కూడా కార్యాలయాల వేళల్లో అందుబాటులో ఉండకుండా కలెక్టరేట్ ప్రాంగణంలో సంచరించడం కలెక్టర్ గమనించారు. గతంలో వార్తా పత్రికలలో సంబంధిత శాఖలకు సంబంధించి వచ్చిన ప్రతికూల వార్తలు పరిశీలించి విధి నిర్వహణ మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేయాలని కలెక్టర్ నిర్ణయించారు. అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న బి.ఉమాదేవికి జిల్లా భూగర్భ జిల్లా అధికారి ఛార్జ్ అప్పగించాలని, అదే విధంగా అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.రవి బాబుకు జిల్లా ఆడిట్ అధికారి ఛార్జ్ అప్పజెప్పాలని ఆదేశించారు.సంబంధిత జిల్లా అధికారులపై విచారణ పూర్తయ్యే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలులేదని జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

## - అంత్యక్రియల్లో పాల్గొన్న అడిషనల్ డిసిపి (ఏఆర్) అనోక్ జైన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వు నందు విధులు నిర్వ హిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మేకల శ్రీనివాస్ (51)గురువారం నాడు గుండెపోటుతో మృతిచెందారు. 1995 వ సంవత్సరం లో పోలీస్ కానిస్టేబుల్ గా విధుల్లో చేరిన శ్రీనివాస్. అంత్యక్రియల నిమిత్తం వారి స్వగ్రామమైన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి భౌతిక కాయాన్ని తరలించి పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఒక కూతురు వున్నారు. ఈ అంత్యక్రియల్లో అడిషనల్ డీసీపీ (ఏఆర్) అనోక్ జైన్ పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియలకు గాను ఇరవై వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (అడ్మిన్ ) మోడెం సురేష్ , ఆర్ఎస్సై సురేష్ తో పాటు ఇతర అధికారులు ఫ్యునెరల్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో కిడ్నాప్ కలకలం

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పట్టణంలోని చేపల మార్కెట్ వద్ద గురువారం ఉదయం ఓ యువకుడిని ముగ్గురు యువకులు కలిసి కారులో కిడ్నాప్ చేశారన్న వార్తతో కలకలం రేపింది. కాగా వివరాల్లోకెళితే.. నల్గొండ జిల్లా దేవరకొండ కు చెందిన సతీష్ తన భార్య కనిపించకపోవడంతో వెతుకుతుండగా హుజురాబాద్ లో ఒక ధనుష్ అనే వ్యక్తితో కలిసి ఉంటుందని తెలియడంతో తన స్నేహితులతో కలిసి హుజురాబాద్ వచ్చారు. గురువారం ఉదయం మార్కెట్ వద్ద ధనుష్ కనబడడంతో అతని మోటార్ సైకిల్ కి కారుతో ఢీ కొట్టి, అతడిని. కారులో ఎక్కించుకొని కరీంనగర్ వైపు వెళ్లారు. ఈ విషయం పోలీసులకు సమాచారం తెలియడంతో వారు కారును అడ్డగించి పట్టుకున్నారు. పోలీసులు పూర్తి వివరాలు తెలుసుకొని ధనుష్ ఫిర్యాదు మేరకు సతీష్, తో పాటు మరో ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు




# వాగేశ్వరిలో ప్రావిడెంట్ ఫండ్ పై అవగాహన కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**

స్థానిక వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో గురువారం ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ కి ప్రావిడెంట్ ఫండ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్ .తానయ్య రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ యొక్క ప్రాముఖ్యతను, దాని వల్ల కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు.అనంతరం ఎంప్లాయిస్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు .చివరగా ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ సత్కరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి ,మెంబర్స్ వి వినోద్ ,ప్రకాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ ,అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఏ రాజేంద్రప్రసాద్ ,సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ ఆదర్శ్ రాజు, వివిధ విభాగతిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన బీజేపి మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్

**సూర్య గన్నేరువరం**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని ఢిల్లీ లోని వారి నివాసంలో మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి కలిసి శు భాకాంక్షలు తెలియజేసి నారు.అనంతరం తన పుట్టినరోజు సందర్భంగా బండి సంజయ్ ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.